బేగంపేట్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

స్థానికులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద
ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు రంగులు పూస్తున్న చిన్నారి

హోలీ.. రంగుల కేళి

- కాలనీలు రంగుల మయం
- స్టెప్పులతో యువత కేరింతలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసానిశ్రీనివాస్‌యాదవ్

ఓయూలో రంగులు చల్లుకుంటున్న విద్యార్థులు

సికింద్రాబాద్/ సనత్ నగర్/ కంటోన్మెంట్: సికింద్రాబాద్, సనత్ నగర్ కంటోన్మెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య సోమవారం ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు. పలుచోట్ల హోలీ సందర్భంగా కాముడి దహనం చేశారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు. రంగులు పూసుకుంటూ ఆటపాటల్లో మునిగితేలారు. గుంపులు గుంపులుగా ద్విచక్ర వాహనాల పై తిరుగుతూ తమకు తెలిసిన వారికి రంగులు పూస్తూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ నృత్యాలు వేశారు.

మోండా డివిజన్ బండిమెట్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఉస్మానియా యూనివర్సిటీలో రంగులు పూసుకుంటున్న విద్యార్థులు

ఓయూలో రంగులు చల్లుకొని కేరింతలు కొడుతున్న విద్యార్థులు

హోలీ సంబురాల్లో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

విజయపురి కాలనీలో రంగులు చల్లుకుంటున్న నూతన్ గౌడ్, శైలజా, నటరాజ్ గౌడ్, గాయత్రి, శారదా కుమారి, డాక్టర్ అను

అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ శేషుకుమారి నివాసంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బోయిగూడలో హోలీ సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు కల్యాణ్‌రామ్, తదితరులు

హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సామాజిక వేత్త సతీశ్ గుప్త,తదితరులు

పికెట్‌లో రంగులు చల్లుకుంటున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్

నల్లపోచమ్మ ఆలయంలో మండల పూజ

పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ మార్చి 25: బేగంపేట్ బ్రాహ్మణవాడిలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని సోమవారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం,విగ్రహ ప్రతిష్ఠ జరిగి 40 రోజులు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన మండల పూజలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, ఆరీఫ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

డెక్కన్ క్లబ్ క్రికెట్ టీం కెప్టెన్ స్వరూప్‌ను సత్కరిస్తున్న
మారేడ్‌పల్లి న్యూ క్లబ్ మెంబర్, ఆలయ పాలక మండలి సభ్యుడు చొల్లేటి రమేశ్

మారేడ్‌పల్లి, మార్చి 25: సికింద్రాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2020-క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం మారేడ్‌పల్లి డెక్కన్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో ఫైనల్స్ విన్నర్స్‌గా మారేడ్‌పల్లి డెక్కన్ క్లబ్ గెలుపొందగా ,రన్నర్ ఆఫ్‌గా జూబ్లీహిల్స్ క్లబ్ నిలిచింది. ఈ సందర్భంగా డెక్కన్ క్లబ్ క్రికెట్ టీం కెప్టెన్ ఆర్.ఎ స్వరూప్‌ను మారేడ్‌పల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం పాలక మండలి సభ్యులు, న్యూ క్లబ్ మెంబర్ చొల్లేటి రమేశ్ శాలువాతో సత్కరించారు. సికింద్రాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 2020- క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, హైదరాబాద్, సికింద్రాబాద్ లోని 8 క్లబ్‌లు పోటీల్లో పాల్గొనడం జరిగిందని క్లబ్ నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ క్లబ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ముఖేశ్, సెక్రటరీ ఎంఎస్ శ్యామ్, ఈసీ మెంబర్స్ మల్లేశ్, నర్సయ్య, అడ్వకేట్ అనురాధ పాల్గొన్నారు.

మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ గణేశ్

కంటోన్మెంట్, మార్చి 25: అమ్మవారి కరుణ కటాక్షాలుతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేశ్ అన్నారు. ఈ మేరకు సోమవారం పాల్గుణ పౌర్ణమి సందర్భంగా మూడో వార్డు బాలంరాయిలోని శ్రీ దండు మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సత్యనారాయణ కథలో పాల్గొన్న తరువాత ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేశ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి దయతో కంటోన్మెంట్‌కు మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కొత్త సంజీవ రెడ్డి(ఆర్టీసీ మాజీ చైర్మన్), బద్దం బల్వంత్‌రెడ్డి, రవి, మహేశ్ కుమార్, రవి కుమార్ పాల్గొన్నారు.

అన్నదానం

సికింద్రాబాద్,మార్చి 25: హోలీ పండుగ సందర్భంగా వారాసిగూడలో బిజుమళ్ల మాధవ సూర్య నారాయణ శర్మ నివాసం వద్ద సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బిజుమళ్ల మాధవ సూర్య నారాయణ శర్మ ప్రారంభించారు. ప్రతి అమావాస్యకు తమ ఆధ్వర్యంలో ఏ ఆధారం లేకుండా ఉన్న వారికి అన్నదానం చేస్తామని ఆయన తెలిపారు. సమాజ సేవలో భాగంగా తాము అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ఎస్ఎస్‌కే సమాజ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న పలువురు

బేగంపేట్ మార్చి 25: లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్‌నగర్ ఎలైట్, ఎస్ఎస్‌కే సమాజ్ సికింద్రాబాద్ సంయుక్తాధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డులోని ఎస్ఎస్‌కే సమాజ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 4 వందల మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరం నిర్వహణకు ఎస్ఎస్‌కే సమాజ్, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ రేసు మాల్లారెడ్డి, గౌరవ అతిథులుగా లయన్స్ రాజేంద్ర ప్రసాద్, సాల్వా సాయిరామ్‌రాజు, టంకు విష్ణు, శివకుమార్,దీపక్ భట్టాచార్య, దీపారాణి, భూషన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

అధ్యక్షుడు సీతారాం

సికింద్రాబాద్,మార్చి25: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎస్సీ ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సీతాఫల్ మండి అధ్యక్షుడిగా నందారం సీతారాంను ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. సీతాఫల్‌మండి డివిజన్ బీఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సాయంత్రం బీదలబస్తీ గ్రౌండ్‌లో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నందారం సీతారాంను ఎన్నుకోవడం తో పాటు కమిటీలో ప్రతినిధులుగా జీఎం మల్లేశం, వీఆర్ (గడ్డం) ప్రసాద్, వీజే శేషగిరిరావు, విద్యా సాగర్ ,భాస్కర్, జీవీ కృష్ణ, రాజు, గోవర్ధన్, చలపతి, శివ ప్రసాద్, రంజిత్ కుమార్, వెంకట్, సాయి, సత్య నారాయణ, నరేందర్ లక్ష్మి, లలిత తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.